RNI-TELTEL/2017/72695

10 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :156

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మణిపూర్ తగలబడుతుంటే మోదీ, షా ఓట్ల వేట

- గిరిజనులు అంటే మోదీకి చులకన
- విభజించు పాలించు అనే విధానాన్ని బీజేపీ అవలంభిస్తోంది
- బీజేపీకి ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం
- లోక్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



హైదరాబాద్(శుభ తెలంగాణ): :గడిచిన తొమ్మిదేళ్లుగా ఈ దేశంలో విభజించు పాలించు అనే విధానాన్ని బీజేపీ అవలంభిస్తోందని, మణిపూర్‌తో సహా దేశంలోని పలు చోట్ల జాతుల మధ్య వైరాన్ని పెంచిపోషిస్తూ బీజేపీ పార్టీ తన అధికారాన్ని పదిలం చేసుకోవాలని చూస్తోందని మల్కాజ్ గిరి ఎంపీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం లోక్ సభలో ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు.

ప్రధానికి ఆదివాసీలు, గిరిజనుల పట్ల చులకనభావం ఉందని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజైనా పార్లమెంట్‌కు వచ్చి దేశంలో ఆదివాసీలు, గిరిజనులపై జరుగుతున్న దాడులపై స్పందిస్తారని అంతా భావించామని కానీ ఆయన రాలేదన్నారు. ఆదివాసీలు, గిరిజనులపై ప్రధానికి చులకనభావమన్నారు. మణిపూర్‌లో జరిగిన దాడులపై ప్రధాని జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఆడబిడ్డలు కాలిపోయి, అక్కడి ప్రజల తలలు తెగిపడుతుంటే బాధ్యత వహించాల్సిన ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు కర్నాటకలో ఓట్ల వేటలో ఉన్నారని ఆరోపించారు. మణిపూర్‌లో గిరిజనులపై జరుగుతున్న దాడులను దృష్టిలో పెట్టుకుని రాముడిని, భజరంగ్ దళ్‌ను రాజకీయాలకు వాడుకుందామని చేసిన ప్రయత్నాలను కర్నాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. బీజేపీకి ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. ఎన్డీయే అంటే నేషన్ డివైడ్ అలయెన్స్ అని ఎద్దేవా చేశారు. ప్రధాని సభకు వచ్చి మణిపూర్ ప్రజలకు విశ్వాసం, నమ్మకం కలిగించేలా ఆదేశించాలని 140 కోట్ల తరపున తాను స్పీకర్‌ను విజ్ఞప్తి చేస్తున్నాన్నారు రేవంత్ రెడ్డి.

ప్రపంచంలోనే అత్యధిక అబద్దాలు ఉన్న పుస్తకాలు బీజేపీ మేనిఫెస్టోలు అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మోదీ నినాదం వన్ నేషన్ వన్ ఎలక్షన్, వన్ ట్యాక్స్ కాదు. ఆయన నినాదం వన్ నేషన్ వన్ పర్సన్..ఇది శోచనీయం.. దేశానికి అవమానం..అని బీజేపీ తీరును రేవంత్ దుయ్యబట్టారు. గత తొమ్మిదేళ్లుగా మోదీ నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు. ప్రతీ ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ నెరవేరలేదు. నల్లధనం వెనక్కు తెచ్చి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అందుకే గొగోయ్ గారు ఇండియా కూటమి తరపున ఇచ్చిన అవిశ్వాసాన్ని సమర్థిస్తున్నా అన్నారు. తెలంగాణను భవిష్యత్ ను నాశనం చేయడానికి లిక్కర్ పార్టీ, నిక్కర్ పార్టీ ఒక్కటయ్యాయి అని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల తీరును ఎండగట్టారు.

## ప్రపంచానికే వ్యాక్సిన్లు సప్లై చేస్తున్నం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రపంచానికే హైదరాబాద్ నుంచి వ్యాక్సిన్లు పంపిణీ చేస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జీఎమ్ ఆర్ ఇన్నోవెక్స్ సెంటర్ లో తెలంగాణ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ కూలింగ్ అండ్ కోల్డ్ చైన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. ఆహారం, వ్యాక్సిన్ లు స్టోరేజ్ చేయడంలో ఈ కోల్డ్ చైన్ ఉపయోగపడుతుందన్నారు. ఫేస్ వన్ లో ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ ఫార్మకు క్యాపిటల్ గా మారిందన్నారు కేటీఆర్. సస్టైనబుల్ కూలింగ్ ప్రమోట్ చేయడమే ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. లాబరేటరీ, కమ్యూనిటీ కూలింగ్ హౌస్ వంటివి కూడా ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ తొమ్మిదేళ్లలో వ్యవసాయరంగం ఉత్పత్తి ఎగుమతులు ఎంతో పెరిగాయన్నారు. రైతులు పండించే ఆహార పదార్థాలు వంటివి భద్రపరిచేందుకు కూడా ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు.

## చిరంజీవి వల్లే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్...



- సినిమా పరిశ్రమ పిచ్చుకే కానీ చిరంజీవి కాదన్న ఉండవల్లి
- కేంద్రమంత్రిగా చిరంజీవి పార్లమెంట్‌లో గట్టిగా మాట్లాడారని కితాబు
- మంత్రిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం సాధారణ విషయం కాదన్న మాజీ ఎంపీ

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ఇచ్చిన పోడు పట్టా భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుంది

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో తెలం గాణ ప్రభుత్వంపై మాజీ ఎంపీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్

వివరాలు 2లో..



## తిరుపతి - సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు!

- నెల్లూరు జిల్లా మనుబోలు రైల్వే స్టేషన్ వద్ద అరగంట పాటు నిలిచిన రైలు
- బాత్రూంలో సిగరెట్ ముక్క ప్లాస్టిక్‌కు అంటుకోవడంతో పొగ వ్యాప్తి చెందినట్లు గుర్తింపు
- టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వ్యక్తి అరెస్ట్

వివరాలు 2లో..



## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

- అవిశ్వాసానికి ప్రజల మద్దతు లేదు.. మోదీపై ప్రజలు నమ్మకంతో ఉన్నారన్న కేంద్రమంత్రి
- అవిశ్వాసంతో కొన్నిసార్లు కూటముల బలమెంతో తెలుస్తుందని వ్యాఖ్య
- నాడు మహాత్ముడు.. నేడు మోదీ క్విట్ I.N.D.I.A.కు పిలుపునిచ్చారు
- అవిశ్వాసంలో పీవీ సర్కార్ డబ్బులిచ్చి గెలిచిందనే ఆరోపణలున్నాయన్న షా
- తాము నిజాయితీగా వ్యవహరించడంతో ఒక్క ఓటుతో ప్రభుత్వం కూలిపోయిందని వెల్లడి
- రుణమాఫీపై తమకు నమ్మకం లేదు.. స్వయం సమృద్ధి అన్న అమిత్ షా



వివరాలు 2లో..

## కాంగ్రెస్ పార్టీ తీరువల్లే శరద్ పవార్ ప్రధాని కాలేకపోయారు

ఇకపైనా పవార్ ప్రధాని అయ్యే అవకాశం లేదన్న మోదీ

ఎన్డీయే కూటమి ఎంపీలతో జరిగిన సమావేశంలో ప్రధాని వ్యాఖ్యలు

ప్రతిపక్షాలలో ప్రతిభావంతులను కాంగ్రెస్ అణచివేస్తోందని ఆరోపణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): :కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల వల్ల ప్రతిపక్షాలలోని పతిభావం తులైన నేతలు కూడా తగిన స్థానం పొందడంలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ



వివరాలు 2లో..

## కళాకారులతో చంద్రబాబు చిందేసిన వేళ...

- సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై చంద్రబాబు యుద్ధభేరి
- ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లిన టీడీపీ అధినేత
- విజయనగరంలో చంద్రబాబుకు ఘస్వాగతం
- కళాకారులతో కలిసి కాలు కదిపిన చంద్రబాబు



వివరాలు 2లో..

## మణిపూర్ లో భారత మాతను చంపేశారు..

### లోక్ సభలో రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై రెండోరోజు బుధవారం లోక్ సభలో చర్చ జరుగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం కాగానే అవిశ్వాస తీర్మానంపై చర్చ మొదలు కాగా.. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రసంగించారు. గత సమావేశాల్లో తాను అదానీ గురించి మాట్లాడితే సభలో చాలామంది సభ్యులకు ఆవేదన కలిగిందని రాహుల్ ఎద్దేవా చేశారు. అయితే, ఇప్పుడు మాత్రం బీజేపీ నేతలు

వివరాలు 2లో..



## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ఏపీలో విద్యుత్ లైన్ కాంట్రాక్ట్?

హైదరాబాద్(శుభ తెలంగాణ): :తెలంగా ణలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఏపీలో ఓ కీలక కాంట్రాక్టు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం రెడీ అయినట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..



# ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ను ఏర్పాటు చేయాలి

- అడిషనల్ జూనియర్ సివిల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ను పాలకుర్తిలో ఏర్పాటు చేయాలి
- సీఎంవో, లా సెక్రటరీలకు ట్విట్టర్ ద్వారా వినతి
- కోర్టు ఏర్పాటుపై మంత్రి ఎర్రబెల్లి తన వైఖరి వెల్లడించాలి
- చేర్యాలకు సాధ్యమైంది.. పాలకుర్తిలో ఎందుకు సాధ్యం కాదు
- సీడీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్..



**శుభ తెలంగాణ :** జిల్లాలో రెండో పట్టణంగా అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో అడిషనల్ జూనియర్ సివిల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ రాజా మాట్లాడారు. పాలకుర్తిలో కోర్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ సీఎంవో, లా సెక్రటరీలకు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జనగామ జిల్లాకు అదనపు కోర్టు మంజూరై 15 నెలలు గడిచినప్పటికీ ఆ కోర్టును ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పాలకుర్తిని డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయలేదని, మేజర్ గ్రామపంచాయతీగా కనీసం గుర్తించలేదని అన్నారు. జిల్లాకు మంజూరైన అడిషనల్ జూనియర్ సివిల్, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ను చారిత్రక నేపథ్యం కలిగిన పాలకుర్తిలో ఏర్పాటు చేయాల్సిన తక్షణ అవసరం ఉందన్నారు. జనగామ నియోజకవర్గంలో చేర్యాలకు కోర్టు మంజూరు చేశారని, జనగామకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలకుర్తిలో ఏర్పాటు చేసేందుకు ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికార నేతలు ఎందుకు చొరవ చూపడం లేదన్నారు. పాలకుర్తి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోర్టు ఏర్పాటు విషయాన్ని పట్టించుకోవడంలేదని, తన వైఖరిని ఏంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. చేర్యాలలో మంత్రి హరీష్ రావు ద్వారా అక్కడి నేతలు పట్టుదలతో కోర్టును సాధించుకున్నారని, జీవో ఎంఎస్ నెం. 43 విడుదల అయిందని, అది పాలకుర్తిలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. కోర్టుకు అవసరమైన ప్రభుత్వ భూములు పాలకుర్తిలో ఉన్నాయని తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, జిల్లా నేతలు అనంతోజు రజిత, జీడి సోమయ్య, శివ ప్రసాద్, సురేష్, సోమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పై కవిత కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కవిరాజ్ తలారీ



**శుభ తెలంగాణ :**తెలంగాణ విప్లవ పోరాటవీరుడు గద్దర్ తెలంగాణ పీడిత జన మహానుభావుడు గద్దర్ పాట మూగబోయింది ఆట అడుగేయనంది , ఒక ఉద్యమ కెరటం విరిగింది ఒక సజ్జన గోపురం ఒరిగింది పొద్దు క్రుంగి పోయింది నడుస్తున్న కాలం చీకటయింది. అని తనకు గద్దర్ పై ఉన్న అభిమానం తో అయన రాసిన పాటలు మరియు అయన మన తెలంగాణ ఉద్యమ సమయం లో ఏన్నో ఉద్యమ పాటలు ఎంతో తెలంగాణ ప్రజలను ప్రేరేపించే విదంగా ఎంతో అద్భుతంగా గద్దర్ వ్రాసారు అంటూ గద్దర్ పై యువజన కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కవిరాజ్ తలారీ కవిత రాయడం జరిగింది.

# మహమ్మద్ అబ్దుల్ రహీం పుట్టినరోజు సందర్భంగా

నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ



**శుభ తెలంగాణ :** జనగామ టౌన్:హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ రహీం పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలో రైల్వే స్టేషన్ బస్టాండ్ వద్ద నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,సామాజిక సేవకులు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ అబ్దుల్ రహీం హం సాత్ ఫౌండేషన్ యొక్క పలు సేవా కార్యక్రమాల్లో తన విలువైన సమయాన్ని కేటాయించారని వారికి హంసాత్ ఫౌండేషన్ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఇదే తరహాలో అందరూ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటూ నిరుపేదలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ రహీం,ముజీబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ద్వారా కోట్లాదిరూపాయల సేవలు జరుగుచున్నాయి - జిల్లా గవర్నర్ ఊటుకూరి ఉమ అన్నపూర్ణ

- వాసవి క్లబ్స్ జిల్లా గవర్నర్ అధికార పర్యటన



**శుభ తెలంగాణ ఒంగోలు ఆగస్ట్09:** వాసవి క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి నేతృత్వంలో ఈ సంవత్సరం ఎన్నో వినూత్నమైన సేవా కార్యక్రమాలు, వాసవి క్లబ్ సభ్యులకు అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీలు, మహిళలకు ప్రత్యేకంగా అద్భుతమైన వేదికపై మహిళా దినోత్సవ కార్యక్రమం మరియు వాసవి ట్రైనర్స్ కు మాస్టర్ ఆఫ్ శర్మని సర్టిఫికెట్ కోర్స్ ఇలా పలు విధాల నూతన కార్యక్రమాలను అమలు చేశారని వాసవి జిల్లా 205 గవర్నర్ ఊటుకూరి ఉమా అన్నపూర్ణమ్మ తెలిపారు. నగరంలోని వాసవి క్లబ్ విజన్ మరియు వాసవి క్లబ్ ఒంగోల్ ఆధ్వర్యంలో జరుగుచున్న సేవా కార్యక్రమాల పర్యవేక్షణకు తమ అధికార పర్యటనలో భాగంగా బుధవారం గవర్నర్ ఒంగోలు విచ్చేశారు.

ఈ సందర్భంగా తొలిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వీధిలో కొలువైన ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోర్టు సముదాయాల వద్ద గల శ్రీ బాపూజీ గో సంరక్షణ సంఘం (గోశాల) యందు గోపూజ నిర్వహించి గోమాతలకు దాణా సమర్పించారు. అనంతరం నగరంలో పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 70 క్లబ్బులు ఉన్నాయని. అన్ని క్లబ్బులు ఈ సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారని, గత నెలలో జరిగిన ఉదయాస్తమ సేవలలో దేశానికి రక్షణగా ఉన్న సైనికులకు మరియు అన్నదాతలైన రైతులకు ప్రత్యేకమైన సన్మాన సత్కార కార్యక్రమాలు, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల్లో 28 లక్షల రూపాయల సేవలను నిర్వహించారని వివరించారు. అంతేకాకుండా వాసవి క్లబ్ ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తూ పేద ఆర్యవైశ్యుల వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతున్నామని, వాసవి సురక్ష పథకం ద్వారా ఎవరైనా వాసవి క్లబ్ సభ్యులు మరణిస్తే వారి నామినీకి ఆర్థిక చేయూతను అందిస్తున్నామని, తద్వారా వారికి కుటుంబ పెద్ద లేని లోటును వాసవి క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ తీరుస్తుందని తెలిపారు. ఆర్యవైశ్యులందరూ వాసవిక్లబ్స్ లో చేరి సమాజ సేవలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వాసవి క్లబ్స్ గవర్నర్ అధికారి పర్యటనలో క్యాబినెట్ కార్యదర్శి గ్రంధి నాగరాజు కుమారి, జిల్లా అధికారి గుర్రం రంగనాథ్, రీజనల్ చైర్మన్ దర్శి మనోహర్ చంద్రశేఖర్, జోన్ చైర్మన్లు చలువాది సత్యనారాయణ, మద్దు అరవింద లక్ష్మి, టంగుటూరి రంగస్వామి, క్లబ్ కార్యవర్గ సభ్యులు అమరా సత్యనారాయణ, నల్లమల్లి బదరి నారాయణ, పబ్బిశెట్టి గోవర్ధన్, గుర్రం సునిల్ కుమార్, చీదెళ్ల వెంకటరామ్, దేవతి రవికుమార్, భూమా శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు మరియు తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి

- పసుమర్రు వాసుల దశాబ్దాల కష్టాన్ని తీర్చాం
- గత ప్రభుత్వాలు కనీసం మంచినీటి సమస్యనే తీర్చలేకపోయాయి
- రూ.6 కోట్ల నిధులతో సమస్యకు పరిష్కారం చూపాం
- అభివృద్ధి పథంలో చిలకలూరిపేట నియోజకవర్గం
- ఇప్పటికే 100 పడకల ఆస్పత్రి ప్రారంభం
- కోట్ల రూపాయలతో గురుకులపాఠశాలలు
- రూ.700 కోట్లతో బైపాస్ నిర్మాణం

**శుభ తెలంగాణ :(పల్నాడు జిల్లా) ఆగస్టు 10:**ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో పల్లెసీమలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. చిలకలూరిపేట పట్టణ శివారు పసుమర్రు గ్రామానికి కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన మంచినీటి పథకాన్ని మంత్రి విడదల రజిని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పసుమర్రు గ్రామానికి మంచినీటి సమస్య దశాబ్దాలుగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వాలు కనీసం ఇక్కడి ప్రజలకు మంచినీటిని అందిద్దామని ఆలోచించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏకంగా రూ.6 కోట్ల నిధులతో మంచినీరు అందించే పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రోజుకు ఒక మిలియన్ లీటర్ల నీటిని గ్రామస్తులకు అందించే సామర్థ్యంతోట్రీట్ మెంట్ ప్లాంట్ ను ఏర్పాటుచేశామని చెప్పారు. ఈ పథకం వల్ల ఏకంగా 7వేల మంది జనాభాకు మంచినీటి అవసరాలు తీర్చే వెసులుబాటు కలిగిందన్నారు. తమ హయాంలో పసుమర్రు గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోకి గ్రామాన్ని తీసుకొచ్చామన్నారు. జగనన్నకాలనీలను కూడా ఇక్కడే ఏర్పాటుచేశామని చెప్పారు. 8వేలకుపైగా ఇళ్ల నిర్మాణం జరిగేలా మూడు లే అవుట్లు పసుమర్రు పరిధిలో అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు పసుమర్రు మరో పట్టణంగా మారిపోతుందని చెప్పారు. సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు... ఇలా అనేక వినూత్న సంస్కరణల ఫలితంగా గ్రామాలు విరాజిల్లుతున్నాయని తెలిపారు. జగనన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో పేట

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చిలకలూరిపేట నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి విడదల రజిని తెలిపారు. రూ.700 కోట్ల తో బైపాస్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. తాజాగా రూ.30 కోట్లతో అభివృద్ధి చేస్తున్న 100 పడకల ఆస్పత్రిని కూడా ప్రారంభించామని చెప్పారు. రెండు గురుకుల పాఠశాలల నిర్మాణం పూర్తయిందన్నారు. చిలకలూరిపేటకు అమృత్ పథకం పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇలా విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు.. అన్ని రకాల అభివృద్ధి పనుల్లో పేట నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# TAJF రాష్ట్రస్థాయి సమావేశం ఈ నెల 11న...




**హైదరాబాద్,ఆగస్టు 9,(శుభ తెలంగాణ)**తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాదులోని హోటల్ మోక్ష, నెక్లెస్ రోడ్ దగ్గర పివీ ఘాట్ రోడ్ లో ఉంటుంది. మధ్యాహ్నం 1:30 నుండి 2:30 గంటల వరకు లంచ్ ప్రోగ్రాం ఉంటుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తనయుడు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పివి ప్రభాకర్ రావు,అలాగే డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ జె న్కో ,డాక్టర్ టి ఆర్ కె రావు,అలాగే ఎఫ్ ఎల్ డి ఐ ప్రెసిడెంట్, తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఛాంబర్స్ కమిటీ ప్రెసిడెంట్ పింగళి వెంకటేశ్వరరావు హాజరుకానున్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని హోటల్ మోక్ష లో జరిగే ఈ సమావేశానికి తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు అధ్యక్షతన జరగనుంది.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు రాష్ట్ర కమిటీ బాధ్యులు,కొత్తగా ఫెడరేషన్ లో చేరబోయే వారు మాత్రమే ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నాము అని .అయితే ఈ సమావేశం లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఆయా జిల్లాలలో పనిచేస్తున్న వారిలో ఫెడరేషన్ కు సహకరించని వారితోపాటు,రాష్ట్ర కమిటీ లో బాధ్యులుగా ఉంటూ ఫెడరేషన్ కు సహకరించని కొంతమందిని తొలగించి మరికొంతమంది కొత్త సభ్యులతో మన ఫెడరేషన్ బలోపేతం చేయడం కోసం తొలగింపులు,నియామకాలు చేపట్టబోతున్నాం.

మిత్రులంతా ఈ సమావేశానికి ఆహ్వానించిన వారు తప్పక హాజరుకావాలని కోరడం జరుగుతున్నది.

# ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి




**శుభ తెలంగాణ :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఎన్ఎంలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని చేస్తున్న నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ల రద్దు చేయాలని ఎలాంటి రాతపరీక్షలు లేకుండా ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి ఏఎన్ఎంలు 20 ఏళ్లుగా సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా విపత్కర సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, కుటుంబాలకు దూరంగా ఉంటూ, పిల్లలకు దూరంగా ఉంటూ తామంతా కష్టపడి సేవలందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1,520 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ నోటిఫికేషన్‌తో ఏఎన్ఎంలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంలు కొన్ని సంవత్సరాలుగా అనేక రూపాలలో పోరాటాలు, కార్యక్రమాలు నిర్వహించినప్పటికి ప్రభుత్వం వారిని పట్టించుకోలేదన్నారు. నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేసి వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు పరిష్కరిస్తుందని తెలిపారు.

# ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం...



**శుభ తెలంగాణ : చిలకలూరిపేట ఆగస్టు 10:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు బుధవారం గ్రామ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బూతు కన్వీనర్లు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో బిఎల్వోలు ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్ జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ఒక సైనికుడు వలె ఓటర్ వెరిఫికేషన్ లో పాల్గొని జాగ్రత్తగా ఉండాలని అలాగే కొత్తగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్చాలని తెలియజేశారు.

# మహేశ్ పుట్టినరోజు.. పలు ఇంట్రెస్టింగ్ విషయాలు!



**శుభ తెలంగాణ :**'పోకిరి'తో ఇండస్ట్రీ రికార్డులు తిరగ రాసి.. 'భరత్ అనే నేను' మూవీతో నాన్ బాహుబలి రికార్డులు సృష్టించి.. 'సర్కారు వారి పాట'తో ఓపెనింగ్స్‌లో సరికొత్త చరిత్ర సృష్టించి.. తరతరాల నిశీధి దాటే చిరువేకువ జాడతడు. పెను తుపాను తలొంచి చూసే తొలి నిప్పు కణం అతడు. అతడే ప్రిన్స్ మహేశ్ బాబు. ఈరోజు ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన గురించి చాలామందికి తెలియని విషయాలే ఈ స్టోరీ.

**తెలియకుండానే సినిమాల్లోకి**

మహేశ్.. 1975 ఆగస్టు 9న మద్రాసులో జన్మించాడు. ఇతడు పుట్టే నాటికే తండ్రి కృష్ణ 100 సినిమాలకు పైగా పూర్తి చేసి, ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ హీరోగా కొనసాగుతున్నారు. ఆరేళ్ల వయసులో మహేశ్ తన అన్నయ్య అయిన రమేశ్‌తో కలిసి విజయవాడ వెళ్లారు. అప్పట్లో దాసరి దర్శకత్వంలో 'నీడ' సినిమా రమేశ్ చేస్తున్నారు. అందులో ఓ కీలక పాత్రని మహేశ్‌కి తెలియకుండానే ఆయనపై తీశారు దాసరి. అలా బాల నటుడిగా మహేశ్ తెరంగేట్రం ఆయనకు తెలియకుండానే జరిగిపోయింది. తర్వాత నాన్న కృష్ణతో 'పోరాటం' సినిమాలో మహేశ్ నటించి, మెప్పించారు.

**చదువుకు బ్రేక్**

స్కూల్ హాలీడేస్ రాగానే షూటింగ్స్‌లో మహేశ్ పాల్గొనేవాడు. అలా బజార్ రౌడీ, ముగ్గురు కొడుకులు, గూఢచారి 117, కొడుకు దిద్దిన కాపురం సినిమాలు చేశాడు. తర్వాత మహేశ్ స్కూల్‌కు వెళ్లడం తగ్గించాడు. సినిమాల వల్ల కొడుకు చదువు ఎక్కడ పాడైపోతుందో అనే భయంతో ఇకపై సినిమాలు వద్దని, బుద్ధిగా చదువుకోవాలని ప్రిన్స్‌కు కృష్ణ చెప్పడంతో మళ్లీ చదువుపై ఫోకస్ పెట్టాడు. పదో తరగతిలో అనుకున్న మార్కులు రాకపోవటంతో తనకెంతో ఇష్టమైన లయోలా కాలేజీలో ఇంటర్ చదివేందుకు అడ్మిషన్ రాలేదు.

కనీసం డిగ్రీలో అయినా అక్కడ సీటు సంపాదించాలని ఇంటర్‌లో కష్టపడి చదివి ఆపై మంచి మార్కులు సాధించి అనుకున్నట్లే లయోలా డిగ్రీ కాలేజీలో బీకామ్ సీటు సాధించాడు. అక్కడ చదువుతున్న టైంలో మళ్లీ సినిమాలవైపు మనసు లాగింది. ఇంకేముంది ఇదే విషయాన్ని తన తండ్రితో చెప్పడం. దానికి కృష్ణ ఓకే అనడం జరిగిపోయాయి. అప్పుడు దర్శకుడు రాఘవేంద్రరావు, నిర్మాత అశ్వినీదత్.. 'రాజకుమారుడు' సినిమాతో మహేశ్‌ను హీరోగా పరిచయం చేశారు.

**వాటికి మాత్రం నో**

తెలుగులో ఇప్పటివరకూ ఒక్క రీమేక్ సినిమాలో నటించని హీరో మహేశ్. బాలీవుడ్ నుంచి ఎన్ని ఆఫర్లు ఇచ్చినా 'తెలుగు' చిత్రాల్లోనే నటిస్తానని వాటిని తిరస్కరిస్తూ వచ్చారు. మహేశ్‌లో నిర్మాత కూడా ఉన్నాడు. అడివి శేష్ తో 'మేజర్' సినిమా తీసి, హిట్ కొట్టాడు. మహేశ్‌కు చాలా ఇష్టమైన దర్శకుడు మణిరత్నం. గతంలో ఓసారి ఇదే చెప్పారు. ఆయనతో ఒక సినిమా చేయాలనే కోరిక ఉందని అన్నాడు. ఈ ఇద్దరి కాంబోలో సినిమా వస్తే బాగుంటుందని ఫ్యాన్స్ కూడా ఆశపడుతున్నారు.

**తండ్రిని మించినోడు**

కొన్ని విషయాల్లో తండ్రి సూపర్ స్టార్ కృష్ణను అనుసరించిన మహేశ్, మరికొన్ని చోట్ల తండ్రిని మించిన కొడుకు అనిపించుకున్నాడు. కృష్ణ కెరీర్‌లో 350కి పైగా సినిమాల్లో నటించినా ఉత్తమ నటునిగా ఒక్క నంది అవార్డు రాలేదు. మహేశ్ మాత్రం కేవలం 27 సినిమాలకే 8 నంది అవార్డులు అందుకున్నాడు. 'రాజకుమారుడు'తో తొలిసారి ఉత్తమ నటునిగా నందిని అందుకున్న మహేశ్.. నిజం, అతడు, దూకుడు, శ్రీమంతుడు, మురారి, టక్కరి దొంగ, అర్జున్ చిత్రాల ద్వారా కూడా నంది అవార్డుకు ఎంపికయ్యారు.

కృష్ణ నట జీవితంలో మొత్తం 350పైగా చిత్రాల్లో కేవలం రెండు జూబ్లీస్ ఉన్నాయి. అవి పండంటి కాపురం, అల్లూరి సీతారామరాజు. ఈ రెండు చిత్రాలు కూడా కృష్ణ సొంత చిత్రాలు కావడం విశేషం. మహేశ్ కెరీర్‌లో నాలుగు చిత్రాలు డైరెక్ట్‌గా నాలుగు ఆటలతో సిల్వర్ జూబ్లీ జరుపుకున్నాయి. అవి మురారి, ఒక్కడు, అతడు, పోకిరి సినిమాలు. ఈ నాలుగు చిత్రాలు హైదరాబాద్ లోని సుదర్శన్ 35%వీవీ%లో సిల్వర్ జూబ్లీ జరుపుకొని ఓ చెరిగిపోని రికార్డును మహేశ్ సొంతం చేశాయి. ఆ తరువాత కూడా మహేశ్‌కు దూకుడు, శ్రీమంతుడు, భరత్ అనే నేను, మహర్షి, సరిలేరు నీకెవ్వరు, సర్కారువారిపాట వంటి సూపర్ హిట్స్ దక్కాయి.

**తొలిసారిగా కొన్న ఫోన్**

మహేశ్‌కు ఎలక్ట్రికల్ గాడ్జెట్స్ అంటే చాలా ఇష్టమట. కానీ సోషల్ మీడియాకు ఆయన దూరంగానే ఉంటారు. తొలిసారిగా ఆయన ఎంతో ఇష్టంగా నోకియా క్లాసికల్ మోడల్ (కీ ప్యాడ్) కొన్నారు. ఇప్పటికీ ఆయన తరచూ ఫోన్లను మారుస్తూ ఉంటారు. ముఖ్యంగా తన తండ్రి కృష్ణతో మాత్రమే సెల్ఫీ దిగేందుకు ప్రిన్స్ ఇష్టపడతారు. స్వతహాగా దాతృత్వం చాటుకోవడంలో మహేశ్ 'శ్రీమంతుడు'.

తండ్రిపై ప్రేమతో కృష్ణ సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని బుర్రిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. తెలంగాణలో కూడా సిద్ధాపురం గ్రామాన్ని కూడా ఆయన దత్తత తీసుకున్నారు. ఆ రెండు గ్రామాల్ని ఆయన భారీగా అభివృద్ధి చేశారు. అలాంటి మహేశ్‌బాబు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ 'హ్యాపీబర్త్‌డే ప్రిన్స్ మహేశ్

## చిరంజీవి గారి మీద కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన చిలకలూరిపేట జనసేన నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజీ




**నిశుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 10:**వైస్సార్సీపీ ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు కేవలం పవన్కళ్యాణ్ మీద చిరంజీవి గారి కుటుంబం మీద కించపరిచే విధంగా మాత్రమే మాట్లాడుతున్నారు కానీ అభివృద్ధి మీద మాట్లాడమే లేదు భోళా శంకర్ మూవీ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ మంత్రులు పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం లా సినిమా వాళ్లపై పడుతున్నారు కానీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి మాట్లాడమని రోడ్ల పై మాట్లాడమని ఉద్యోగాలు గురుంచి మాట్లాడాలి కానీ సినిమా వాళ్ళ రెమ్యూనరేషన్ గురుంచి కాదని సూచించరు దానికి గాను కొడాలి నాని మాట్లాడుతూ సినిమా హీరోలోని పకోడీగాళ్ళు గా అభివర్ణించటం తగదని అలానే నాదెండ్ల మనోహర్ గారిపై చేసిన వ్యాఖ్యలను బాలాజి తప్పుబట్టారు వైస్సార్సీపీ లో గుడివాడ లో నీకు ఓటమి తప్పదు కాబట్టి పార్టీ మారాలన్న టిడిపి లో స్థానం లేదు కాబట్టి జనసేన ఒక్కటే నీకు దిక్కు పవన్కళ్యాణ్ గారి అపాయింట్మెంట్ కోసం నువ్వు ఎంతో వేంపరేలేడుతున్నావ్ కదా నువ్వు మంచిగా మారి చొక్కా గుండీలు పెట్టుకుని పాన్ పరాగ్ మానేసి పేకాట క్లబ్ లు మానేసి సవ్యంగా మాట్లాడటం నేర్చుకుని మా చిలకలూరిపేటకురా నేను పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇప్పిస్తా అని పెంటేల బాలాజి అన్నారు

పేర్ని నాని గురుంచి మాట్లాడుతూ చిరంజీవి కేంద్ర మంత్రి గా ఉన్నప్పుడు మన రాష్ట్రం లో ఒక్క మీ మచిలీపట్నం నియోజకవర్గంనకు మాత్రమే 4.75 కోట్లు మంజూరు చేసిన విషయం మరిచి నువ్వు చిరంజీవి గారిని దూషించడం నీ అవివేకంగా మేము భావిస్తున్నాం అని బాలాజి విమర్శించారు

పోలవరం గురుంచి అడిగితె పవన్ కళ్యాణ్ రెమ్యూనరేషన్ గురుంచి సినిమా కలెక్షన్ గురుంచి మాట్లాడే అంబటి రాంబాబు కి మంత్రిగా ఎమ్మెల్యే గా కొనసాగే అర్హత లేదని బాలాజి ఘాటుగా స్పందించ్చారు

ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చియ్య చిలకలూరిపేట మండల నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరావు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి అచ్చుకోల యల్ బి నాయుడు యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్లా కోటి, పట్టణ నాయకులు పగడాల వెంకటేశ్వరావు తోటకూర అనిల్ యడ్లపాడు మండల కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు పాల్గొన్నారు

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన: షేక్ జాన్ సైదా



**శుభ తెలంగాణ ;: (చిలకలూరిపేట) ఆగస్టు 10** మండలం పోతవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పలపాటి భాష(బైక్ మెకానిక్ ) ని బుధవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పరామర్శించి10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష పట్నం కరిముల్ల తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది...



**ఎల్బీనగర్, ఆగస్ట్ 09 శుభ తెలంగాణ :**జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ ఇంచార్జ్ పొన్నూరు శిరీష ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన క్రియాశీలక సభ్యులు మిరియాల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఇచ్చిన ఐదు లక్షల చెక్కును తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరు శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధా రామ్ రాజా లింగం లు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకి జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు, వీర మహిళలు, ఎల్బీనగర్ నియోజకవర్గం జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



**శుభ తెలంగాణ ;: (చిలకలూరిపేట) ఆగస్టు 10** చిలకలూరిపేట నియోజకవర్గం మానుకొండ వారి పాలెంలో జరిగిన భవిష్యత్తుకు భరోసా మహాశక్తి కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా నియోజకవర్గం అధ్యక్షురాలు అమరా రమాదేవి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి పట్టణ కార్యదర్శి రాయి పద్మ కౌన్సిలర్లు కంచర్ల కరుణ కూనల ప్రమీల పట్టణ కమిటీ సభ్యులు సుభాషిని రాజేశ్వరి సుజాత

# బెజవాడలో విషాదం.. కూతురి ప్రేమకు తల్లి బలి



**శుభ తెలంగాణ (పల్నాడు జిల్లా) ఆగస్టు 10:**పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతో ప్లాన్ చేసుకుని ఉంటారు. వయసు రీత్యా వారికి కావాల్సిన సౌకర్యాలన్నీ కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు.. ఇక పెళ్లీడుకొచ్చాక.. ఒక మంచి అబ్బాయిని చూసి, పెళ్లి చేయాలని కలలు కంటారు. పిల్లలే తమ సర్వస్వమని బ్రతికే పేరెంట్స్‌కి.. తమ చేతుల మీదుగా పెళ్లి చేయాలని అనుకుంటారు. ఒక పండుగలా పెళ్లి తంతు నిర్వహించి, తమ బిడ్డని అత్తారింటికి పంపాలని కోరుకుంటారు. అలాంటిది.. ప్రేమ మోజులో పడి అమ్మాయిలు ఇళ్లు వదిలి వెళ్లిపోతే.. తల్లిదండ్రులు మనసు ఎంత క్షోభకు గురవుతుంది? వారి బాధని ఎవ్వరూ వర్ణించలేరు. కొందరైతే ఈ బాధని జీర్ణించుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతుంటారు. ఇప్పుడు ఓ తల్లి కూడా కూతురి ప్రేమ కారణంగా తనువు చాలించింది. ఆ వివరాల్లోకి వెళ్తే.. విజయవాడలోని భవానీపురంలో లలిత అనే మహిళ తన భర్త, కుమార్తెలతో నివసిస్తోంది. ఇతరుల్లాగా తమ కూతురిని ఇంట్లోనే బంధీగా ఉంచకుండా, తన కాళ్ల మీద తాను నిలబడాలని.. ఎంబీఏ వరకు కూతురిని చదివించారు. దీంతో ఆమె హైదరాబాద్‌లో ఉద్యోగం సంపాదించింది. ఓ ప్రైవేట్ కంపెనీలో మంచి స్థాయిలో ఉంది. ఇంకేముంది.. ఒక మంచి అబ్బాయిని చూసి, తమ కూతురికి పెళ్లి చేయాలని పేరెంట్స్ భావించారు. కానీ.. ఇంతలోనే కూతురు కుండబద్దలయ్యే విషయం చెప్పింది. ఆరు నెలల క్రితం తాను ఒక అబ్బాయిని ప్రేమించానని, అతడ్నే పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నానని చెప్పింది. అప్పటి నుంచి ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఎంత చెప్పినా తమ కూతురు మాట వినలేదు. అతడ్నే చేసుకుంటానని మొండికేసింది. నిన్న మంగళవారం కూడా వివాదం తలెత్తడంతో.. తల్లి లలిత తీవ్ర మనస్థాపానికి గురైంది. ఆ బాధలోనే ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది..

## రాచకొండ అకౌంట్ ఆఫీసర్ కి గోల్డ్ మెడల్

**ఎల్బీనగర్, ఆగస్ట్ 09 శుభ తెలంగాణ :** ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ – 2023 పోటీల్లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరుగా పనిచేస్తున్న పి. ప్రదీప్ కుమార్ కీ గోల్డ్ మెడల్ లభించింది. 6 ఆగస్ట్ 2023 గన్ ఫౌండ్రీ, హైదరాబాద్ నందు నిర్వహించిన 83 కిలోల కేటగిరీ లో మొత్తం 400 కిలోలు (160 కిలోల డెడ్ లిఫ్ట్, 80 కిలోల బెంచ్ ప్రెస్, 160 కిలోల స్క్వాట్) బరువును ఎత్తి మొదటి స్థానంతో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సంవత్సరం ఆగస్టు నెల జార?ండ్ రాష్ట్రం నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అఖిల భారత పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన సందర్బంగా రాచకొండ పోలీస్ కమిషనర్



దేవేందర్ సింగ్ చౌహాన్, ఐపిఎస్ ప్రదీప్ కుమార్ ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ 7వ వార్షికోత్సవ వేడుకలు...

**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...**

**ఎల్బీనగర్, ఆగస్ట్ 09 శుభ తెలంగాణ :**హయత్ నగర్ డివిజన్ లోని ఎస్.వి కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్ నగర్ సెంటన్నియల్ వారి ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనే సంస్థ సేవభావంతో కూడుకున్నది, కేవలం సేవ చేయడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉదేశ్యం, ఇలాంటి సంస్థ రోజు రోజుకు వ్యక్తుల సంఖ్య పెరగడం చాలా సంతోషకరమైన విషయం, లయన్స్ క్లబ్ కి నాకు చాలా దగ్గరి అనుబంధం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి లయన్ రాధాకృష్ణ, లయన్ డాక్టర్. జి. మహేందర్ కుమార్ రెడ్డి, హెచ్. వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసులు, జి. సురేంద్ర మోహన్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జి జి హెచ్ సూపరింటెండెంట్ ఏకుల కిరణ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్



**శుభ తెలంగాణ (చిలకలూరిపే ట) ఆగస్టు 10:** గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరి ంటెండెంట్ ఏకుల కిరణ్ ని బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్. అనంతరం ఆయనను శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సేవల విషయంలో ఘనమైన చరిత్ర ఉందని అన్నారు.అటువంటి చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆస్పత్రికి బహుజన సామాజిక దృక్పథం కలిగిన కిరణ్ సూపరింటెండెంట్ రావడం శుభ పరణామమని,

ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల విషయంలో పలు ఆరోపణలు విమర్శలు చోటు చేసుకున్నాయని ఇటువంటి సవాళ్లు అన్నిటిని అధిగమించి దారిద్ర రేఖకు దిగువనున్న పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఉన్న మంచి పేరు నిలబెట్టే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## జెండా ఎగరవేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు .

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి.



**శుభ తెలంగాణ మహబూబాబాద్.** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట 63వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. వేడుకలో ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవాలు భారతదేశం అంతట గొప్పగా నిర్వహించుకోవడం జరిగిందని, మండల కేంద్రంలో కూడా గొప్పగా నిర్వహించడం సంతోషకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు మండల మల్లేష్ యాదవ్ , టౌన్ అధ్యక్షులు ఎండి రసూల్.బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్యం రవి. అయోధ్య పురం ఉపసర్పంచ్ కంకటి ముక్తేశ్వర్ గౌడ్. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు వాంకుడోత్ కొమ్మాలు. మండల సుధాకర్. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్. మండల యువ నాయకులు పేరాల సురేందర్. దోమ ఉపేందర్. తంగళ్ళపల్లి సునీల్.భూక్య కిషన్. నాంచారి వినయ్. చిన్నారి సతీష్.ఎస్సీ సెల్ మండల నాయకులు శంకర్. తంగళ్ళపల్లి కృష్ణ. ప్రశాంత్. దోమ సతీష్. తదితరులు పాల్గొన్నారు,

## పిట్లం మండలంలోని నూతన గ్రామపంచాయతీల భవనములు ప్రారంభించిన ఎమ్మెల్యే




**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వివిధ గ్రామాలు గోధుమ చిన్న కొడప్ గల్ రాంపూర్ గౌరారం గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవన్లో జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమంత్ సిందే ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల జీవితాలు పూర్తిగా మారాయని వారి జీవితాలలో స్వేచ్ఛను వెలుగును నింపడానికి సీఎం కేసీఆర్ దృఢ సంకల్పంతో ప్రణాళిక ప్రకారం నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలని వారు వారి జీవన స్థాయి రేటు పెంచాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి పరుస్తున్నారని మరియు తెలంగాణ యావత్ భారత దేశంలోనే నెంబర్ వన్ స్థాయిగా నిలిచే విధంగా పనిచేస్తున్నారని ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా కనబడే విధంగా అభివృద్ధి చేస్తున్నారని సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి రైతు బాంధవుడు రైతు నేస్తం రైతుల కొరకు పనిచేసే మనిషి అని రైతు బాగున్నప్పుడే దేశం బాగుపడుతుందని వారు అన్నారు తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేసి వసతులు కల్పించి ఎటువంటి కొడత లేకుండా చూస్తున్నారని మరియు ఇంతకుముందు ఆయన విలేజ్ లకు గ్రామపంచాయతీ ఉండేదని సరిగ్గా పాలనందేది కాదని అది గమనించిన కేసీఆర్ ప్రత్యేక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసి వారి గ్రామాలలో వారి చేత పరిపాలన గ్రామం బాగుపడే విధంగా అభివృద్ధి చెందే విధంగా ఉంటుందని ఆలోచన చేసి నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేశారని ఇలా ఆయన పని చేసే ప్రతి పని ప్రజల కోసం తెలంగాణ అభివృద్ధి చెందే దిశగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వారు అన్నారు. అభివృద్ధి పనులు వివరాలు1. బిసి కమ్యూనిటీ భవనం మార్దండా, నిధులు (%జణూ యాణఖీ% ) అంచనా విలువ 10.00 లక్షలు

2. గ్రామ పంచాయతీ భవనం గోడ్మేగావ్,నిధులు (%వీ+చీ=జు+ూ%) అంచనా విలువ 20.00 లక్షలు

3. బిసి కమ్యూనిటీ భవనం ధర్మారం , నిధులు (%జణూ యాణఖీ% ) అంచనా విలువ 10.00 లక్షలు

4.గ్రామ పంచాయతీ భవనం చిన్న కొడపగల్ ,నిధులు (%వీ+చీ=జు+ూ%) అంచనా విలువ 20.00 లక్షలు

5. అంగన్వాడీ భవనం , చిన్న కొడప్గల్, నిధులు (%ూూా×ూంవీూా 15ష్ట ఖీఱఉఖుఅఉవ%), అంచనా విలువ 10.00 లక్షలు

6.గ్రామ పంచాయతీ భవనం రాంపూర్ కలాన్, నిధుల) అంచనా విలువ 20.00 లక్షలు

7..గ్రామ పంచాయతీ భవనం చిన్న గౌరారం ,నిధుల (ఎంజీఎన్ఆర్ ఈజీఎస్) అంచనా విలువ 20.00 లక్షలుగా కేటాయించారని సూచించారు ఈ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ సిందే మరియు ఎంపీపీ కవిత విజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి , పిట్లం మండల సర్పంచుల పురం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసవి సావిత్రి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ శపథం రెడ్డి ,పిట్లం మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్, మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు, పంచాయతీ సెక్రెటరీ భారతి, వార్డు మెంబర్లు ఎల్లయ్య ,డి సాయిలు, మహేందర్, సత్తయ్య ,లక్ష్మి కవిత, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన బాధితులకు 10 క్వింటాల బియ్యం అందజేత.

- గాజుల గట్టు కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో.




**శుభ తెలంగాణ :**భారీ వర్షాలకు పంట నష్టం, ఆస్తి నష్టం పోయిన ములుగు జిల్లా ప్రజలకు 10 క్వింటాల బియ్యం గూడూరు మండలంలోని గాజుల గట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క కు అందజేయడం జరిగింది. రాష్ట్రంలో భారీ వర్షాలకు ములుగు జిల్లా అతలాకుతలమైందని నష్టపోయిన రైతులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి .యాకుబ్ పాషా తెలియజేశారు. ఊరు వదిలి మండలానికి చేరుకొని, బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న కొండాయి, మల్యాల గ్రామ ప్రజలకు ఈ బియ్యం అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సీతక్కను ఎండి. యాకూబ్ పాషా కోరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, గాజుల గట్టు గ్రామ సర్పంచ్ పడిగే వసంత రమేష్, ఉప సర్పంచ్ ఎలికట్టే వెంకన్న, మండల సీనియర్ నాయకులు ధరం సోత్ బాలు నాయక్, కామ గాని చంద్రమౌళి, ధారావత్ బాలు, కొర్ర సుక్య, శ్రీరాముల సాయి, గట్టు రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వైకాపా అరాచక పాలనపై పార్లమెంటులో చర్చ జరగాలి: ప్రత్తిపాటి

- వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత: ప్రత్తిపాటి పుల్లారావు
- నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయనే నమ్మకం లేదు: ప్రత్తిపాటి
- యువగళంతో రాష్ట్ర ప్రజల్లో లోకేష్ పై అచంచలమైన విశ్వాసం: ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ ;** (పల్నాడు జిల్లా (ఆగస్టు 10 : రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు దౌర్జన్యాలు అవినీతిపై పార్లమెంటులో చర్చించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించి ఏదో ఒక విధంగా తెదేపా నాయకులపై కేసులు పెట్టాలనే దురాలోచన దుర్మార్గపు ఆలోచన జగన్ ప్రభుత్వం చేస్తోందని ప్రత్తిపాటి మండిపడ్డారు సత్తెనపల్లి నియోజకవర్గంలో జరిగిన యువనేత లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు పాదయాత్రలో యువనేతతో కలిసి ప్రత్తిపాటి నడిచారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని చెప్పడానికి చిత్తూరు జిల్లాలో తెదేపా శ్రేణులపై పెడుతున్న కేసులే నిదర్శనమని అన్నారు ఎక్కడా లేని విధంగా చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జులు నాయకులపై ఎస్పీ రాశాంత్ రెడ్డి కేసులు పెట్టారని ఇప్పటికే 270 మందిపై కేసులు పెట్టారని ఇంకెంతమందిపై పెడతారో తెలియని పరిస్థితి ఉందని ఇలాంటి దుర్మార్గపు చర్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన జగన్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నట్లు కనిపిస్తోందని ప్రత్తిపాటి విమర్శించారు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా ఒకవైపు చంద్రబాబు మరోవైపు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం ప్రజాగళమై సాగుతుండటం తండోపతండాలుగా తరలివచ్చి హారతులిస్తూ అపూర్వ స్వాగతం పలుకుతుండటంతో చూసి ఓర్వలేక జగన్ ఉక్రోషంతో అక్రమ తప్పుడు నాన్ బెయిలబుల్ కేసులతో తెదేపా శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రాజెక్టులను చూడటానికి వెళ్తే చంద్రబాబును అడ్డుకుంటున్నారని ప్రాజెక్టులు ఏమైనా జగన్ జాగీరా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు వైకాపా ప్రభుత్వ దౌర్జన్యాలు అక్రమ కేసులు దాడులకు భయపడేవారెవరూ లేరని.. కేసులనూ లెక్కచేసే పరిస్థితి లేదని.. జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. వైకాపా అరాచకాలను ఎదుర్కొని తెదేపా శ్రేణులంతా ధైర్యంగా నిలబడుతారని.. అక్రమ కేసులపై న్యాయస్థానంలో పోరాటం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని.. చిత్తూరు జిల్లాలో జరిగిన ఘటనతోనైనా కేంద్రం కళ్లు తెరవాలని కేంద్రం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు చివరకు చంద్రబాబుపై అన్నమయ్య జిల్లాలో కేసు పెట్టారని దుయ్యబట్టారు చంద్రబాబుతో సహా చిత్తూరు జిల్లాలో తెదేపా నాయకులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు వైకాపా అసమర్థ, మొద్దునిద్ర పాలనతో 90–95 శాతం పూర్తయిన ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని ఎందుకు పూర్తి చేయలేకపోయారో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు 72 శాతం పూర్తయిన పోలవరాన్ని ఎందుకు పడకేయించారని ప్రత్తిపాటి ప్రశ్నించారు పోలవరం నిర్మాణంపై జగన్ చేతులెత్తేశాడని ఒక మూరు?డు అధికారంలో ఉంటే ఎంతనష్టం జరుగుతుందో చెప్పడానికి పోలవరమే పెద్ద కేస్ స్టడీ అని అన్నారు పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి 13 జిల్లాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్ధి చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు సాగునీటి రంగానికి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయం నిర్లక్ష్యంపై ప్రశ్నించి వాస్తవాలు వివరించేందుకే చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపట్టారని వివరించారు రాజధాని అమరావతిని జగన్ సర్వనాశనం చేశారని ఏపీ రాజధాని ఏదంటే సమాధానం చెప్పలేని దుస్థితి కల్పించారని ప్రత్తిపాటి మండిపడ్డారు పల్నాడులో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోందని రాష్ట్ర ప్రజల్లో లోకేష్ పై అచంచలమైన విశ్వాసం ఏర్పడిందని ప్రత్తిపాటి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని జగన్ నమ్ముకున్న వర్గాలే చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటున్నాయని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు రాష్ట్రంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయనే నమ్మకం లేదని రాష్ట్రపతి పాలన పెట్టి ఎన్నికలు నిర్వహించాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

## న్యూస్ ఇండియా కథనానికి స్పందించిన శిశు సంక్షేమ శాఖ మంత్రి



- ఆ..కుటుంబాన్ని ఆదుకుంటాం..! అండగా నిలుస్తాం..!!
- నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి అభాగ్యురాలి కథనం పై పెద్దమనుసుతో స్పందించిన మంత్రి సత్యవతిరాథోడ్...


అపన్న హస్తం కోసం ఎదురుచూపు!

- భర్తను కోల్పోయి ఆర్థిక సాయం కోసం ప్రార్థిస్తున్న భార్య పిల్లలు
- చనిపోయిన భర్త ఫోటో పట్టుకొని రోధిస్తున్న భార్య పిల్లలు

న్యూస్ ఇండియా తెలుగు ఆగస్టు 8 (తొర్రూర్ డివిజన్ రిపోర్టర్ డి వీరాంజనేయులు) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామంలోని క్రీ,శే చిల్ముల ప్రసాద్ చారి %౦%% క్రీ,శే వెంకట్రామయ్యచారి,ఒక్క విశ్వకర్మ కుటుంబ దీన స్థితిలో ఉంది,కోవిడ్ సమస్యతో బాధపడుతు చనిపోయారు. 15లక్షల రూపాయలు ఖర్చు చేసి చికిత్స తీసుకున్నా కూడా భర్త ప్రాణాలు కోల్పోయారు,భార్య, ముగ్గురు పిల్లలు దీన స్థితిలో

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ లోని తన నివాసానికి రేపు ఉదయం 9.30గంటలకు రావాలని ఆహ్వానం.. తెలంగాణరాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానలక్ష్యం.. ఆ..లక్ష్యసాధన దిశలోనే పాలనసాగుతుందన్న మంత్రి సత్యవతిరాథోడ్...

## నాటిన మొక్కలను సంరక్షించుకుందాం

సర్పంచ్ సుగుణగంగాధర్




**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలకేంద్రంలో బుధువారం రోజున సర్పంచ్ సుగుణ గంగాధర్ చేతుల మీదగా హరితహారం లో భాగంగా కంగ్టి నుండి నారాయణఖేడ్ కు వెళ్లే రహదారికి ఇరువైపులా మొక్కలను నాటడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ గంగాధర్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కంగ్టి గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రజలు భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ ఉపసర్పంచ్ కొంకే గణపతి,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి సంప్రదాయాలతో

# అట్టహాసంగా ఆదివాసీ దినోత్సవం

**భద్రాచలం ఆగస్ట్ 9 శుభ తెలంగాణ :** ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో నిలువుటద్దం ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు.

బుధవారం నాడు భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ,గంటల దొర, మల్లు దొర ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ప్రపంచంలో 7 భాషలు ఉన్నాయని 90 శాతం భాషలు ఆదివాసి కి సంబంధించిన వని, భాషలు లేని ఆదివాసీలు5 శాతం మాత్రమే ఉన్నారని ఆదివాసీలు తక్కువ మంది మాత్రమే భాషలో మాట్లాడతారని ఇలా ఉండడం వల్ల మన భాష సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దాదాపు పది కోట్ల మంది జనాభా తెలుగు మాట్లాడతారని, అమెరికా దేశం వారు కూడా తెలుగు నేర్చుకొని మాట్లాడడానికి ప్రయత్నిస్తారని, అయినా వారి సాంప్రదాయాన్ని భంగం కలిగించుకోరని ఆదివాసి కుటుంబాలు వారి పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కృతి సాంప్రదాయాలు భాషలోని ప్రాముఖ్యతను తల్లిదండ్రులు నేర్పించాలని అన్నారు. ఆదివాసి గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు సంప్రదించవచ్చని, ఆదివాసి గిరిజనుల కోసం తప్పనిసరిగా వారి జీవనోపాధికి కృషి చేస్తానని అన్నారు.

అంతకుముందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్ మరియు వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు ,వసతిగృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు పిఓగా కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు వివిధ గిరిజన సంఘాల నాయకులకు సన్మానించారు. అలాగే పదో తరగతిలో ఏ గ్రేడ్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంకంపాలెం హెచ్ఎం వెంకటేశ్వర్లు, డి గొల్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి కి ప్రత్యేకంగా ఐసిడిఏపీఓ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు,ఎక్స్ ఎంపీ మీడియం బాబురావు, గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర ,పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్ మూర్తి, సుధారాణి ,అరుణ ,వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ జిఎం కుర్చీకి వినతి పత్రం...

- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి...

**ఎల్బీనగర్, ఆగస్ట్ 09 శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంచినీటి పైప్లైన్ శంకుస్థాపనల కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాలనీలో శంకుస్థాపనలు జరిపిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జలమండలి అధికారులు... సమాచారం ఇవ్వలేదని అడిగినందుకు డివిజన్లోని శ్రీనివాస కాలనీలో ఎమ్మెల్యే అనుచరుల ఫోటోలు ఫ్లెక్సీ లలో లేనందున కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్ కి సమాచారం ఇచ్చినందుకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అపి మరోక కాలనిలో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. ప్రోటోకాల్ ప్రకారం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సమాచారం ఇచ్చినందున ఎమ్మెల్యే కాలనీలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిలిపివేయడం విచారకరమైన విషయమని అలాగే ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వకపోవడంపై నాకు నష్టపోయేది ఏమీ లేదు కానీ కాలనీ అభివృద్ధి తమ లక్ష్యమన్నారు. ఫోటో కాల్ లో భాగంగా బిజెపి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి పేరును శిలాఫలకంపై ఎందుకు పెట్టలేదు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీల పేర్లను ఎందుకు వేశారని ప్రశ్నిస్తూ కాలనీలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన బోర్డు వద్ద కాలనీవాసులతో కలిసి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు నిరసన తెలిపారు. అనంతరం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ సంబంధించిన



వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే జిఎం వినోద్ కుమార్ వస్తున్నానని రెండు, మూడు గంటల వరకు రాకపోవడంతో స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి, చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కొత్తపేట్ కార్పొరేటర్ పవన్ కుమార్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానపల్లి శ్రీనివాస్ రెడ్డి లు కలసి జిఎం కుర్చీకి ప్రోటోకాల్ ప్రకారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవకూడదని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, అధ్యక్షురాలు సరస్వతి, నందకిషోర్, అధ్యక్షులు పాండురంగారెడ్డి, రవికుమార్, సంజీవరెడ్డి, యాదయ్య, ఆజాద్, అశోక్, సైదులు, నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, శంకర్, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, సందీప్ రెడ్డి, శరత్ కుమార్, శ్రీధర్ రావు, కామేష్, పవన్ రెడ్డి, సురేష్, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళను పరామర్శించిన మంత్రి మల్లారెడ్డి



**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో 2023 ఆగస్టు 6 ఆదివారం రోజున కీచకుని చేతిలో అవమాన పడిన మహిళను పరామర్శించిన మంత్రి చామకూర మల్లారెడ్డి. వార్త కథనాల ద్వారా సమాచారం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి నేరుగా భాధిత మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆ మహిళను తన కన్న బిడ్డలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తల్లి తండ్రి లేని తన జీవనోపాధి కొరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తన అర్హతకు తగిన ఉద్యోగం ఇవ్వాలని కమిషనర్ తో ఇప్పటికే మాట్లాడానని, తను కోల్కున్న తర్వాత ఉద్యోగంలో చేరవచ్చని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కేటాయించనున్నట్లు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తన పెళ్లి బాధ్యతలు కూడా నేనే తీసుకుంటానని భరోసానిచ్చారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన పెద్ద మారయ్యకు త్వరలోనే శిక్షపడేలా చూస్తానని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మహిళా పోలీసుల సంఖ్య పెంచుతామని, ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, భారాసా అధ్యక్షుడు భాషవోని కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో పద్మశాలి రాజ్యాధికార సాధన కోసం చలో కోరుట్ల పద్మశాలి యుద్ధభేరికి భారీగా మండలంలోని పద్మశాలి కుల బాంధవులు కుటుంబాలతో ప్రతి ఒక్కరూ తరలిరావాలని పెద్ద వంగర మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎనగందుల సంతోష్ కుమార్ కోశాధికారి ఆడేపు సంజీవ అన్నారు ..అలాగే పద్మశాలీలు అంతా ఏకమై పోరాడాలని ప్రతి ఒక్క పద్మశాలి కులస్తులు 50 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు పద్మశాలి గుర్తింపు కార్డు ఇవ్వాలని పద్మశాలి బందు కూడా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నామని తెలిపారు..

ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాము శ్రీనివాస్, చిలుకమారి సత్తయ్య, ఎనగందుల ఆనంద్ కుమార్, కస్తూరి సోమయ్య , పాము సోమయ్య ,వేముల వెంకటాద్రి ,వేముల చంద్రహరి ,కొండ్లె రాజు ,ఎలగందుల బిక్షపతి ,శ్రీరామ్ మురళి ,పాము లక్ష్మీనారాయణ ,తదితరులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ జీవిత బీమా చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి...



**శుభ తెలంగాణ :**రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ గత కొద్దీ రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి భార్య అంబటి రమాదేవి కి మరియు వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాగాని రమేష్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో మరణించగా వారి భార్య అయిన సుధాగాని సోమా లక్ష్మి లకు బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరు అయిన జీవిత బీమా 200,000 రెండు లక్షలు రూపాయలు విలువ కల చెక్కులను ఈ రోజు హన్మకొండ మంత్రి గారి క్యాంపు కార్యాలయం లో పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి %డ% ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు..

ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్ లు సర్పంచ్ కందికట్ల స్వామి, గూబ ఎల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొమ్మటి సుభాష్, పార్టీ ముఖ్య నాయకులు సుధాగాని రంజిత్ , మంద యాకుబ్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, తాటికాయల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**శుభ తెలంగాణ :** తొర్రూరు పట్టణ కేంద్రంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శామకూరి ఐలయ్య, బిజ్జాల అనిల్, ధరావత్ జైసింగ్, దొంగరి శంకర్ ,కర్నెనాగరాజు, జలీల్,సురేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి నేతలపై దాడిచేసి, దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి:

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



**శుభ తెలంగాణ : తొర్రూర్ డివిజన్ :**విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నేడు ఛలో సచివాలయ కార్యక్రమం చేపట్టిన %ూ×ాఖీ% నేతలపై దాడి చేసి,దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై కనబరుస్తున్నది సవతి తల్లి ప్రేమని,ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా రంగం అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదని, ఉంటే రాష్ట్ర బడ్జెట్ లో అధిక శాతం నిధులు విద్యారంగానికి ఎందుకు కేటాయించడం లేదో స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. అటువంటి సందర్భంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నేడు తలపెట్టిన సచివాలయ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి నివేదించాలన్న పోరాటం న్యాయమైనదేనని వారు అన్నారు. విద్యార్థి నేతలపై చేయి చేసుకుని దాడి చేసి, దుర్భాషలాడిన డీసీపీ వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో %ూ×ాఖీ% మండల కార్యదర్శి కిన్నెర సోయల్ మండల నాయకులు సాయి కిరణ్ యశ్వంత్. సత్య ప్రసాద్,ధీరజ్ పాల్గొన్నారు.

## ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి నేతలపై దాడిచేసి, దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- ఎ ఐ ఎస్ ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి డిమాండ్



**శుభ తెలంగాణ :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నేడు ఛలో సచివాలయ కార్యక్రమం చేపట్టిన ఏ ఐ ఎస్ ఎఫ్ నేతలపై దాడి చేసి,దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఎ ఐ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర నాయకుడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎ ఐ ఎస్ ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై కనబరుస్తున్నది సవతి తల్లి ప్రేమని,ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా రంగం అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదని, ఉంటే రాష్ట్ర బడ్జెట్ లో అధిక శాతం నిధులు విద్యారంగానికి ఎందుకు కేటాయించడం లేదో స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. అటువంటి సందర్భంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నేడు తలపెట్టిన సచివాలయ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి నివేదించాలన్న పోరాటం న్యాయమైనదేనని వారు అన్నారు. విద్యార్థి నేతలపై చేయి చేసుకుని దాడి చేసి, దుర్భాషలాడిన డీసీపీ వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కొమ్మనపల్లి విద్యార్థులు

కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య



**శుభ తెలంగాణ :** స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాల కోసం రాష్ట్రస్థాయిలో హకీంపేటలో జరిగే క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన తొర్రూర్ మండలంలోని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న గుగులోతు మమత, మరియు నాలుగవ తరగతి చదువుతున్న గుగులోతు ప్రత్యూష, ఎంపికైనట్లు కోమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య తెలిపారు
మమత ప్రత్యూష లను అభినందిస్తూ ఆయన మాట్లాడుతూ వీరిద్దరూ కూడా సాధారణంగా చురుకుగా ఉండేవారని వారి యొక్క ప్రతిభను పాఠశాల స్థాయిలో గుర్తించి క్రీడా పోటీలకు పంపిస్తే మండల స్థాయిలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడి రేపు హైదరాబాదులోని హకీంపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు గతంలో కూడా ఈ పాఠశాల నుంచి వైశాలి,శ్రీలత లు క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ఈ పిల్లలు పోటీలలో పాల్గొనడం అభినందనీయం అన్నారు
వీరి ఎంపిక పట్ల %వీజూా% గుగులోతు రాము %వీచీూ% తుమ్మ వెంకటేశ్వర్లు శ్యాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డి ,వారి యొక్క తల్లిదండ్రులు యకూబ్ నాయక్ వినోదఏమోహన్ రజిత లు , స్థానిక సర్పంచ్ పాద్య రమేష్ మరియు తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు

## తొర్రూర్ ఆర్టీసీ డిపో సిబ్బందికి అవార్డులు...



**శుభ తెలంగాణ :**తొర్రూర్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురికి ప్రగతి చక్ర అవార్డులను బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అవార్డులను రీజినల్ మేనేజర్ శ్రీలత అందించారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన ఎంకే స్వామి డి త్యాగరాజు యూ మమత శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది వృత్తిరీత్యా అంకితభావంతో పనిచేయడంతో పాటు బాధ్యతాయుతంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం అవార్డులు పొందిన వారు మాట్లాడుతూ అందరి సహకార సమన్వయంతో పనిచేయడంతోనే అవార్డులు రావడం జరిగిందని అన్నారు. అవార్డులు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం కృపాకర్ రెడ్డి, డిపో మేనేజర్ పరిమళ తదితరులు ఉన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com